జేఈఈ మెయిన్స్‌లో 'రెసోనెన్స్' విజయదుందుభి

ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో చైర్మన్ రాజిరెడ్డి

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 13 : జేఈఈ మెయిన్స్-1 ఫలితాల్లో వరంగల్ రెసోనెన్స్‌కు చెందిన ఆరుగురు విద్యార్థులు 99శాతం కంటే ఎక్కువ, 112 మంది విద్యార్థులు 90 పర్సంటేజీకి పైగా స్కోర్ సాధించి విజయ డంకా మోగించారు. సీహెచ్ ధీరజ్-99.96, ఏ సాయిశ్రీనివాస్- 99.81, టీవీ సాయి ప్రణీత్-99.67, డీ శ్రీ తేజ-99.41, వీ చంద్ర శేఖర్-99.31 , ఎం బాలఆదిత్య-99.15 సాధించారని, వీరితో పాటు చాలా మంది విద్యార్థులు ఎన్ఐటీల్లో సీట్ పొందడానికి కావాల్సిన పర్సంటేజీ సాధించారని రెసోనెన్స్ చైర్మన్ లెక్కల రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. ఈ విజయం తమ కృషితో పాటు ఉపాధ్యాయులు, రెజోనెన్స్ మేనేజ్‌మెంట్, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే సాధ్యమైందన్నారు. రెజోనెన్స్ వరంగల్ డైరెక్టర్లు లెక్కల మహేందర్ రెడ్డి, మాదిరెడ్డి దేవేందర్‌రెడ్డి విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సత్కరించారు.

ఎస్సార్ విద్యార్థుల ప్రభంజనం

డీ మనీశ్ | టీ తేజస్వీ | దీపాన్ష్‌రెడ్డి
నిహాల్ శ్రీవాత్సవ్ | శ్రీరాంరెడ్డి | సిద్ధార్థ్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 13 : జేఈఈ(మెయిన్స్) ఫలితాల్లో ఎస్సార్ విద్యాసంస్థల విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రభంజనం సృష్టించారని చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన ఫలితాల వివరాలు వెల్లడించారు. దొంతుల మనీశ్(99.99 శాతం), తుమ్మ తేజస్వీ(99.95 శాతం), దీపాన్ష్ రెడ్డి(99.91), నిహాల్ శ్రీవాత్సవ్ (99.91 శాతం) సాధించారని, శ్రీరాం రెడ్డి(99.88), సిద్ధార్థ్‌రెడ్డి (99.77), వడ్లూరి ప్రీతక్(99.75), సాయిప్రణతి(99.66), ఉప్పాల సూర్యతేజ(99.57), చెన్నకేశవరెడ్డి(99.43), మోదుల శ్రీవల్లి(99.42), మంచాల చంద్రదీప్(99.35), సుబ్రహ్మణ్య ఆకాశ్(99.32), వల్లూరి వైశాలి(99.31) సాధించారన్నారని పేర్కొన్నారు. 18 మంది విద్యార్థులకుపైగా 99 శాతం సాధించినట్లు చెప్పారు. డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి ఉన్నారు.

'సంరక్ష'లో మెడికల్ కౌన్సిల్ మెంబర్‌కు సన్మానం


డాక్టర్ అజిత్‌ను సన్మానిస్తున్న సభ్యులు

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 13: టీఎస్ఎంసీ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ బిల్డింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన సంరక్ష హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ అజిత్ మహ్మద్‌ను మంగళవా రం సన్మానించారు. వరంగల్‌లోని హాస్పిటల్‌లో చైర్మన్ డాక్టర్ దొడ్డ రమేశ్‌కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ దిడ్డి శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో శాలు వా కప్పి అజిత్‌ను సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ పోలా నటరాజ్, బందెల మోహన్‌రావు, కస్తూరి ప్రమీల, లక్ష్మీదీపక్, రవికుమార్, శ్రీనివాస్, హరీశ్, మేఘన, శ్రావ్యరెడ్డి, పోలా మహేశ్, సురేశ్, అభినయ్, విద్యాధరి, కృష్ణ, సుమంత్, అజీమ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, SHAIK AKBAR ALI, S/o. SHAIK FAREETH (New name), previously called SHEIK AKBAR ALI, S/o. SHEIK FAREETH (Old name), R/o.: H.No. 19-11-239/1, Shambhunipet, Khila Warangal(M), Warangal Dist-506005, Telangana, India and solemnly declare.
NTW-00

CHANGE OF NAME
★I, EMMADI SATEESH KUMAR (Old Name), S/o. EMMADI DASU, R/o. 2-8-277/1, Waddepally, Hanmakonda Dist.- 506370, T.S., India., Have Changed My Name as SATHEESH KUMAR.E. (New Name), S/o. EMMADI DASU.
NTW-5690

వ్యవసాయ భూమి అమ్మబడును

★12ఎ|| తరి పొలము, 10ఎ|| రాగడి, వీటికి నీటి సౌకర్యం కలదు. ముస్త్యాలపల్లి గ్రామం, నడికూడ మం||, హనుమకొండ జిల్లా. ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323212

PLOT FOR SALE
★1089 గజముల ప్లాట్, సర్వే నెం. 187, L.R.S. కూడా కట్టబడినది. దర్గా గ్రామం, కాజీపేట మండలం, ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323213

LOANS
★వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార, ప్రాపర్టీ కొరకు అతి తక్కువ వడ్డీతో రుణాలు ఇప్పించబడును. Cibil అవసరం లేదు. NPA కూడా దరఖాస్తు, హన్మకొండ. సెల్: 8790379618.
NTW-5689

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437

CHANGE OF NAME
I, KONA RATHNAMALA (New Name), previously called KONBOINA RATHNAMALA (Old Name), R/o. H.No. 2-5-615, Choti Masjid, Subedari, Hanumakonda Dist.-506001, T.S., India. and solemnly declare.

CHANGE OF NAME
I, KONA SRIKAR (New Name), previously called KONBOINA SRIKER (Old Name), R/o. H.No. 2-5-615, Choti Masjid, Subedari, Hanumakonda Dist.-506001, Telangana State, India. and solemnly declare.

CHANGE OF NAME
I, KONA SRIKAR, S/o. KONA PRABHAKAR (New Name), previously called KONBOINA PRABHAKAR (Old Name), R/o. H.No. 2-5-615, Choti Masjid, Subedari, Hanumakonda Dist.-506001, Telangana State, India. and solemnly declare.

CHANGE OF NAME
I, KONA KALPANA (New Name), previously called KONBOINA KALPANA (Old Name), R/o. H.No. 2-5-615, Choti Masjid, Subedari, Hanumakonda Dist.-506001, Telangana State, India. and solemnly declare.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

నదీ జలాల హక్కుల కోసం ఉద్యమిస్తాం

- బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు వినయ్‌భాస్కర్
- సభకు తరలివెళ్లిన శ్రేణులు

హనుమకొండ చౌరస్తా : సభకు వెళ్లే బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న దాస్యం వినయ్‌భాస్కర్

నయీంనగర్ : నల్లగొండ బహిరంగ సభకు వెళుతున్న వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 13: కృష్ణానదీ జలాల్లో తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమిస్తామని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ నిర్వహిస్తున్న సభకు పార్టీ ఆఫీస్ నుంచి వినయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు(కేఆర్ఎంబీ)కు కాంగ్రెస్ ప్రభుత్వం అప్పగించడాన్ని ఖండిస్తున్నామన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగిందని, ఇప్పుడు మళ్లీ నీటి కోసం ఉద్యమిస్తామన్నారు. ప్రాజెక్టులు కట్టి, తెలంగాణను సస్యశ్యామలం చేసింది కేసీఆరే అని, చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం నీటి హక్కులను కేంద్రానికి వదిలిపెట్టడం తెలంగాణ ప్రజలకు అన్యాయం చేయడమేనని ఆరోపించారు. మెరుగైన పాలన అందించడం అంటే ప్రజలకు మంచి చేయాలి తప్ప అన్యాయం చేయొద్దని, మార్పు చేస్తామంటూ వచ్చిన కాంగ్రెస్ పేర్లు, చిహ్నాలు మార్చడం తప్ప, పాలనలో వైవిధ్యమేమీ లేదని ఎద్దేవా చేశారు. కాకతీయ కళాతోరణం రాచరికానికి కాదు సుపరిపాలనకు సూచిక అని అన్నారు. కుడా మాజీ చైర్మన్లు మర్రి యాదవరెడ్డి, సుందర్‌రాజ్ యాదవ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ తాళ్లపల్లి జనార్దన్‌గౌడ్, కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, ఉమ్మడి వరంగల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు నయీముద్దీన్ తరలివెళ్లారు.

కేఆర్ఎంబీకి అప్పగించడం సరికాదు

నయీంనగర్ : కొట్లాడి సాధించుకున్న తెలంగాణ కేసీఆర్ పదేళ్ల పాలన సుభిక్షంగా ఉందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కృష్ణా నది ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడం సరికాదని, రైతాంగం సాగు, తాగునీటికి ఇబ్బందులు పడే పరిస్థితి వస్తుందని బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా జలాల నిర్వహణ బాధ్యతను కేంద్రానికి అప్పగించడాన్ని నిరసిస్తూ కేసీఆర్ పిలుపు మేరకు నల్లగొండ బహిరంగ సభకు వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణుల వాహనాలకు ఆయన ప్రశాంత్‌నగర్‌లో జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కేసీఆర్ ప్రజలకు సంక్షేమ పథకాలు, రైతాంగానికి నీరు, కరెంట్ అందించారన్నారు. కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించడం వల్ల ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాల రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. రైతుల కష్టాలను గ్రహించిన కేసీఆర్ రాష్ట్రంలో హక్కుల కోసం మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ 20 ఏండ్లు వెనక్కిపోయే ప్రమాదం ఉందన్నారు.

నల్లగొండకు తరలిన నేతలు

హసన్‌పర్తి : నల్లగొండ జిల్లాలో జరిగిన కేసీఆర్ సభకు మండలకేంద్రం నుంచి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి రజినీకుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మేక భగవాన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జక్కు రమేశ్‌గౌడ్, పార్టీ దేవన్నపేట గ్రామ అధ్యక్షుడు పోలెపెల్లి రాజు పాల్గొన్నారు.

లారీ ఢీకొని యువకుడి మృతి

సుబేదారి, ఫిబ్రవరి 13 : హంటర్‌రోడ్డులో మంగళవారం లారీ ఢీకొన్న ఘటనలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. హనుమకొండ గౌతంనగర్‌కు చెందిన శ్రీరామోజు హేమంత్(27) స్నేహితుడితో కలిసి బాలసముద్రం నుంచి హంటర్‌రోడ్డు వైపు బైక్‌పై వెళ్తుండగా హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద లారీ ఢీకొట్టడంతో బైక్ వెనుకాల కూర్చున్న హేమంత్ అక్కడికక్కడే మృతి చెందినట్లు సుబేదారి పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

బైక్ ఢీకొని మరో యువకుడు..

హుజూరాబాద్ రూరల్ : పట్టణ సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు మృతి చెందాడు. ఎల్కతుర్తి మండలం పెంచికలపేటకు చెందిన ఎలిమి పవన్ (25) పరకాల క్రాస్ వద్ద బస్సు దిగి నడుచుకుంటూ వెళ్తుండగా దేశాయిపేటకు చెందిన రమేశ్ బాబు బైక్‌తో ఢీకొ ట్టాడు. దీంతో పవన్‌కు తీవ్ర గాయాలు కాగా, ఎంజీఎం దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తరలిస్తుండగా మృతిచెందాడు.

ట్రాలీ ఆటో ఢీకొని మరొకరు..

ఖానాపురం : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన బుధరావుపేటలో జరిగింది. ఎస్సై మాధవ్‌గౌడ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన షేక్ జానీపాషా(38) బ్యాండ్ మాస్టర్‌గా పని చేస్తున్నాడు. సోమవారం రాత్రి గ్రామంలో ఓ వివాహ వేడుకకు వెళ్లాడు. తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో 365 జాతీయ రహదారి దాటుతుండగా గూడూరు వైపు నుంచి నర్సంపేటకు వస్తున్న ట్రాలీ ఆటో ఢీకొట్టింది. దీంతో అతడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు నర్సంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై చెప్పారు.

అక్కపై తమ్ముడి దాడి

కాజీపేట, ఫిబ్రవరి 13 : దర్గా కాజీపేటలో తమ్ముడు అక్కపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన మంగళవారం జరిగింది. బాధితురాలి కథనం ప్రకారం.. దర్గా కాజీపేటకు చెందిన పొన్నం పద్మపై ఆమె తమ్ముడు మోడెం చంద్రశేఖర్‌తో పాటు మరో ఇద్దరు దాడి చేయగా, తీవ్రంగా గాయపడింది. ఈ మేరకు పద్మ కాజీపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేశారు. పద్మను ఎంజీఎం దవాఖానకు తరలించారు.

వృద్ధురాలి అప్పగింత

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 13 : ఎంజీఎం దవాఖాన నుంచి అదృశ్యమైన వృద్ధురాలు ఎట్టకేలకు బంధువుల చెంతకు చేరింది. నెక్కొండ మండలం హరిశ్చంద్రనాయక్ తండాకు చెందిన జాటోత్ సాజ్జి ఎంజీఎంలో చికిత్స పొందుతూ ఈ నెల 9న దవాఖాన నుంచి అదృశ్యమైంది. ఆమె కుమార్తె ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టి, వృద్ధురాలి ఆచూకీ కనుగొని, మంగళవారం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు సీఐ తుమ్మ గోపి తెలిపారు.

బాల్యవివాహం అడ్డగింత

వర్ధన్నపేట, ఫిబ్రవరి 13 : బాలికను 30 ఏళ్ల యువకుడికి ఇచ్చి వివాహం జరిపించేందుకు కుటుంబ సభ్యులు యత్నించడంతో అధికారులు అడ్డుకున్న ఘటన రాయపర్తి మండలంలో మంగళవారం జరిగింది. ములుగు జిల్లాకు చెందిన 15 ఏళ్ల బాలికను రాయపర్తి మండలానికి చెందిన 30 ఏళ్ల యువకుడితో వేంకటేశ్వరస్వామి ఆలయంలో వివాహం జరిపించేందుకు ఇరు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేశారు. విషయం తెలుసుకున్న అధికారులు ఆలయానికి వెళ్లి అడ్డుకున్నారు. అనంతరం బాలికను ఆశ్రమానికి తరలించారు.

విద్యార్థి నాయకుల నిర్బంధం

శాయంపేట, ఫిబ్రవరి 13 : కాంగ్రెస్ పాలనలో అక్రమ అరెస్టులు మొదలయ్యాయని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు కొమ్ముల శివ, డీవైఎఫ్ఐ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మంద సురేశ్, ఏబీవీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆకుతోట భానుప్రసాద్ అన్నారు. సీఎం మేడిగడ్డ బరాజ్ పర్యటన సందర్భంగా తమ ముగ్గురిని శాయంపేట పో లీసులు ఉదయం నాలుగు గంటలకే అరెస్టు చేసి స్టేషన్‌లో నిర్బంధించారన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు.

గ్రీన్‌ఫీల్డ్ హైవే భూ నిర్వాసితులు..

దామెర : సీఎం మేడిగడ్డ పర్యటన దృష్ట్యా గ్రీన్‌ఫీల్డ్ హైవే భూ నిర్వాసితులను దామెర పోలీసులు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కాగా, ఎట్టిపరిస్థితుల్లో భూములను ఇచ్చే ప్రసక్తే లేదని భూ నిర్వాసితుడు, రైతు బొల్లు సమ్మిరెడ్డి అన్నారు.

కిషన్‌రెడ్డి ముందే బీజేపీలో లుకలుకలు

వేదికపై సీనియర్లకు దక్కని చోటు


వేదిక కింద కూర్చున్న మార్తినేని ధర్మారావు

వరంగల్, ఫిబ్రవరి 13 : క్రమశిక్షణ కలిగిన పార్టీగా గొప్పలు చెప్పుకునే బీజేపీలో రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి ముందే లుకలుకలు బయటపడ్డాయి. మంగళవారం వరంగల్ పార్లమెంట్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ ఘటన చోటు చేసుకుంది. సమావేశ వేదికపై సీనియర్లకు చోటు దక్కలేదు. కొత్తగా పార్టీలోకి వచ్చిన నేతలు కుర్చీలను ఆక్రమించారు. దీంతో సీనియర్ నాయకులు మార్తినేని ధర్మారావు, వంగాల సమ్మిరెడ్డి వేదిక కింద కూర్చోవాల్సి వచ్చింది. దీంతో వేదిక మీద ఉన్న నాయకులతో సీనియర్ నాయకుడు వంగాల సమ్మిరెడ్డి వాగ్వాదానికి దిగారు. తాను జనసంఘ్ నాటి నుంచి పార్టీలో ఉన్నానని, కనీస గౌరవం ఇవ్వరా అంటూ నిలదీశారు. తర్వాత మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మార్తినేని ధర్మారావును వేదికపై రావాలని ఆహ్వానించినా ఆయన తిరస్కరించారు. నూతనంగా ప్రారంభించిన కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేస్తే బాగుండేదంటూ ఆయన వేదిక మీదకు వెళ్లకుండా కిందనే కూర్చున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి ముందే సీనియర్ నాయకులకు జరిగిన అవమానంపై పార్టీ శ్రేణులు చర్చించుకోవడం కనిపించింది.

కౌంటింగ్ ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా చేయాలి


కౌంటింగ్ ప్రదేశాల వివరాలను పరిశీలిస్తున్న కలెక్టర్లు

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 13 : వచ్చే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కౌంటింగ్ ఏర్పాట్లు చేయాలని వరంగల్ పార్లమెంట్(ఎస్సీ) నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పీ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పార్లమెంట్ నియోజకవర్గంలోని వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట, పరకాల, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్, భూపాలపల్లి నియోజకవర్గాల అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన కౌంటింగ్ ఎనుమాముల మార్కెట్‌లో నిర్వహించనున్న నేపథ్యంలో ప్రావీణ్యతో కలిసి హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, మహేందర్‌జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా కౌంటింగ్ ప్రక్రియ ఏర్పాట్లపై సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ కౌంటింగ్ నిర్వహణకు అనువైన ప్రదేశాలను గుర్తించాలని, బ్యాలెట్ బాక్స్‌ల భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటు, స్ట్రాంగ్ రూంల ఎంపిక, ఓట్ల లెక్కింపునకు అవసరమైన గదులు, అబ్జర్వర్, మీడియా గదులు, వసతులు, బారికేడ్ల ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ వెంట ఇన్‌చార్జి డీఆర్‌వో వాసుచంద్ర, ఘన్‌పూర్ ఆర్డీవో రామ్మూర్తి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రసాదరావు, తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, రవికుమార్, ఎండీ ఇక్బాల్, విజయ్‌కుమార్, శ్రీనివాస్ ఉన్నారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్య వివిధ పార్టీల సమక్షంలో ఈసీఐఎల్ ఇంజినీర్లతో కొనసాగుతున్న ఈవీఎంల ఎఫ్ఎల్‌సీ ప్రక్రియను పరిశీలించారు.

ముగిసిన మొదటి దశ ఈవీఎంల తనిఖీ

హనుమకొండ చౌరస్తా : హనుమకొండ జిల్లాకు సంబంధించిన ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ మంగళవారం ముగిసింది. ఎనుమాముల మార్కెట్ యార్డులోని ఈవీఎంల గోదాం వద్ద ప్రక్రియను కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. అనంతరం ఈవీఎంలను పోలీస్ భద్రత మధ్య స్ట్రాంగ్ రూమ్‌కు తరలించి సీల్ వేశారు. ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, అదనపు కలెక్టర్ మహేందర్ జీ, హనుమకొండ ఆర్డీవో రమేశ్ పాల్గొన్నారు.

సమాజానికి సేవ చేయడం గొప్ప అవకాశం : డీఈవో

నర్సంపేటరూరల్, ఫిబ్రవరి 13: సమాజానికి సేవ చేయడం గొప్ప అవకాశమని వరంగల్ డీఈవో వాసంతి అన్నారు. లక్నేపల్లిలోని జడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం 17వ జిల్లాస్థాయి గోనె మల్లయ్య మెమోరియల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. విద్యార్థులు నిత్యం సమాజంలో జరిగే ఘటనలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతితోపాటు జ్ఞాపికలు అందించారు. హెచ్ఎం మాధురి, నిర్వాహకుడు గోనె ప్రతాప్, డీసీఈబీ సెక్రటరీ కృష్ణమూర్తి, గోనె ఉమాదేవి పాల్గొన్నారు.

పదో తరగతి ప్రత్యేక తరగతుల పరిశీలన

పోచమ్మమైదాన్: దేశాయిపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను డీఈవో వాసంతి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక తరగతులు, విద్యార్థులకు అందజేస్తున్న అల్పాహారాన్ని పరిశీలించారు. డీసీఈబీ సెక్రటరీ కృష్ణమూర్తి, ఉపాధ్యాయుడు సమ్మయ్య ఉన్నారు.

భూ వివాదంలో రైతు ఆత్మహత్య

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 13 : ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు (50) అనే రైతు భూ వివాదంలో మనస్తాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ గోదారి రాజుకుమార్ కథనం ప్రకారం.. రాజేశ్వర్‌రావుకు ప్రధాన రహదారి పక్కనే వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమి విషయంలో ఇదే గ్రామానికి చెందిన ఎర్రబెల్లి సంపత్‌రావుతో వివాదం నడుస్తోంది. పలుమార్లు పంచాయితీలు సైతం జరిగాయి. ఇందులో సంపత్‌రావుకు పొలాటి వేణుగోపాల్‌రావు మధ్యవర్తిత్వం వహించి రాజేశ్వర్‌రావును బెదిరించాడు. అంతేకాకుండా ఆ భూమిని ఎల్కతుర్తికి చెందిన తిరుపతిరెడ్డి పేరిట రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ క్రమంలో కొద్ది రోజుల క్రితం వేణుగోపాల్‌రావు, సంపత్‌రావు, తిరుపతిరెడ్డితోపాటు మురళీమోహన్, సురేశ్‌రెడ్డి భూమివద్దకు వచ్చి తీవ్రస్థాయిలో రాజేశ్వర్‌రావుతో గొడవపడి వేధింపులకు పాల్పడ్డారు. దీంతో మనస్తాపానికి గురైన రాజేశ్వర్‌రావు సోమవారం 'నా చావుకు వేణుగోపాల్‌రావు కారణం' అని సూసైడ్ నోట్ రాసి పురుగుల మందు తాగాడు. చికిత్సకోసం వైద్యశాలకు తరలించగా, పరిస్థితి విషమించి మంగళవారం రాత్రి మృతి చెందాడు. కాగా తన భర్త మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని భార్య శైలజ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

18న ఆర్ట్స్ ఆడిటోరియంలో ఉద్యమకారుల ఐక్యత సదస్సు

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 13 : తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్ష అమలు కోసం ఈ నెల 18న ఆర్ట్స్ కాలేజీలో ఉద్యమకారుల ఐక్యత సదస్సు నిర్వహిస్తున్నట్లు వరంగల్ ఉమ్మడి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక కన్వీనర్ రేపల్లె సరోత్తమ సూరి తెలిపారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు.

సమస్యల పరిష్కారానికే డాక్ అదాలత్

వరంగల్‌చౌరస్తా, ఫిబ్రవరి 13: వినియోగదారుల సమస్యలను పరిష్కరించడానికి, సేవలను మరింత చేరువ చేయడానికి తపాలా శాఖ అధికారులు చర్యలు చేపడుతున్నారు. తెలంగాణ సర్కిల్ పరిధిలోని వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు పోస్ట్ మాస్టర్ జనరల్ ఆధ్వర్యంలో 45వ డాక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వరంగల్ డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ స్వామి వెంటక లక్ష్మీనరసింహారావు మంగళవారం తెలిపారు. తపాలా సేవల్లో ఇబ్బందులను ఎదుర్కొంటున్న వారు తమ ఫిర్యాదులను 45వ డాక్ అదాలత్ అని రాసిన ఎన్వలప్ కవర్ ద్వారా కే శ్రీకాంత్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్ (స్టాఫ్ అండ్ విజిలెన్స్), చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ కార్యాలయం, తెలంగాణ సర్కిల్, హైదరాబాద్, 500001 అడ్రస్‌కు మార్చి ఒకటి లోగా పోస్టు చేయాలని కోరారు. ఫిర్యాదులో తప్పనిసరిగా మొబైల్ నంబర్, మెయిల్ ఐడీ పొందుపర్చాలని, గూగుల్ మీట్ ద్వారా ఫిర్యాదుదారుడికి సంబంధిత లింక్‌లు అందిస్తామని తెలిపారు.

వడ్డేపల్లి రైల్వే గేట్ నేటి నుంచి శాశ్వతంగా మూసివేత

కాజీపేట, ఫిబ్రవరి 13 : కాజీపేట-హసన్‌పర్తి రోడ్ రైల్వే స్టేషన్ల మధ్యలోని వడ్డేపల్లి నంబర్-1 రైల్వే గేట్‌ను బుధవారం నుంచి శాశ్వతంగా మూసి వేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ సమీపంలో రూ.12 కోట్లతో నిర్మించిన ఆర్వోబీ వినియోగంలోకి వచ్చిందని, దీంతో ఈ నెల 14వ తేదీ నుంచి రైల్వేశాఖ ఈ రైల్వే గేట్‌ను శాశ్వతంగా మూసి వేయాలని ఆదేశాలను జారీ చేసిందని తెలిపారు.

బోనస్‌పై మాట మార్చిన కాంగ్రెస్ : పెద్ది

నర్సంపేట, ఫిబ్రవరి 13 : ధాన్యానికి మద్దతు ధర కంటే బోనస్ రూ.500 ఇచ్చి కొనుగోలు చేస్తామని, మిగతా పంటలకు కూడా బోనస్ ఇస్తామని గత ఎన్నికల్లో హామీ ఇచ్చి న కాంగ్రెస్.. నేడు మాట మార్చి ధరలు పడిపోయినప్పుడు మాత్రమే బోనస్ ఇస్తామని ప్రజలను మోసం చేస్తున్నదని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి విమర్శించారు. పట్టణంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలోని 8వ పేజీలో స్పష్టంగా ఏయే పంటకు ఎంత బోనస్ చెల్లిస్తారో ఉందని, అది చూసి రైతులు కాంగ్రెస్‌కు ఓటు వేశారన్నారు. క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తామని నేడు మాట మార్చడం రైతులను అవమానించడమే అవుతుందని విమర్శించారు. కేసీఆర్ సర్కారు రైతుల కల్లాల వద్దే నేరుగా కొనుగోలు చేసిందని గుర్తు చేశారు. హామీలు అమలు చేయకుండా తప్పించుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు నిలదీయాలని పిలుపునిచ్చారు.

ట్రేడ్ లైసెన్స్ లేకుంటే కఠిన చర్యలు

వరంగల్, ఫిబ్రవరి 13 : ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ రాధికా గుప్తా హెచ్చరించారు. గ్రేటర్ పరిధిలో వ్యాపారాలు చేసే వారంతా విధిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలన్నారు. అనుమతులు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్న వారికి లైసెన్స్ ఫీజులో 50 శాతం జరిమానా విధిస్తామన్నారు. ఫిబ్రవరి 15లోగా ట్రేడ్ లైసెన్స్ ఫీజులు చెల్లించాలని, లేకపోతే షాపులను సీజ్ చేస్తామని అన్నారు.

వాతావరణంపై పరిశోధన చాలా ముఖ్యం

నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నిట్ డైరెక్టర్

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 13 : ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్యల్లో వాతావరణ మార్పు ఒకటని, ఈ తరుణంలో పర్యావరణం, వాతావరణంపై పరిశోధన చేయడం చాలా ముఖ్యమని నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి అన్నారు. వాతావరణ మార్పుల పర్యవేక్షణ కోసం సౌరశక్తితో నడిచే వాతావరణ కేంద్రాన్ని నిట్‌లో ఏర్పాటు చేశారు. యూఎస్ కాన్సులేట్, సిటీ యూనివర్సిటీ ఆఫ్ న్యూయార్క్ (సీయూఎన్‌వై) సహకారంతో దీన్ని స్థాపించారు. ఆ యూనివర్సిటీ ప్రొఫెసర్ నీల్ ఫిలిప్ మాట్లాడుతూ భారతదేశంలోని 8 రాష్ట్రాల్లో ఇప్పటివరకు 17 సౌర ఆధారిత వాతావరణ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. నిట్, సిటీ యూనివర్సిటీ మధ్య సహకార పరిశోధనలను కూడా ప్రారంభిస్తామని చెప్పారు. కాగా, యూనివర్సిటీ ఆఫ్ సస్కట్చేవాన్(కెనడా)తో నిట్ ఎంవోయూ కుదుర్చుకుంది. నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, సస్కట్చేవాన్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ అజయ్‌కుమార్ దలై మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. డీన్ అకడమిక్ శరత్ బాబు, డీన్ ఫ్యాకల్టీ వెల్ఫేర్ వేణు వినోద్, కెమికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి సురేశ్, కెమికల్ ఇంజినీరింగ్ ఫ్యాకల్టీ సమక్షంలో ఎంవోయూ మార్చుకున్నారు.

గోల్డ్‌కాయిన్‌పై ప్రార్థనా మందిరం


యాదగిరి రూపొందించిన ప్రార్థనా మందిరం

గిర్మాజీపేట, ఫిబ్రవరి 13: యూఏఈ అబుదాబీలో బీఏపీఎస్ స్వామినారాయణ సంస్థ ఆధ్వర్యంలో నిర్మించగా, నేడు ప్రారంభించనున్న హిందూ ప్రార్థనా మందిర నమూనాను 22.7 మిల్లీ మీటర్ల వ్యాసం కలిగిన ఏడు గ్రాముల బంగారు నాణెంపై ఎల్లమ్మబజార్‌కు చెందిన స్వర్ణకారుడు కత్రోజు యాదగిరి రూపొందించారు. నాణెంపై ఒకవైపు శ్రీస్వామినారాయణ చిత్రాన్ని, మరోవైపు ఆలయ నిర్మాణ నమూనాను చెక్కారు. ఈ నాణెం చేయడానికి ఆరు రోజులు పట్టిందని యాదగిరి తెలిపారు.

మద్దిమేడారంలో మండె మెలిగె పండుగ

నల్లబెల్లి, ఫిబ్రవరి 13: మద్దిమేడారం సమ్మక్క-సారలమ్మ జాతరలో మంగళవారం మండె మెలిగె పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. పూజారులు దురిశెట్టి సమ్మయ్య, దురిశెట్టి నాగరాజు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించగా, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ నందరం కవిత, ఎగ్జిక్యూటివ్ అథారిటీ అధికారి భిక్షమాచారి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

డీఆర్డీవో బాధ్యతల స్వీకరణ

ఖిలావరంగల్, ఫిబ్రవరి 13: వరంగల్ డీఆర్డీవో కౌసల్యాదేవి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందచేశారు.

అభ్యర్థుల కోసం ప్రత్యేక బస్సులు

ఖిలావరంగల్, ఫిబ్రవరి 13: కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా నియామక పత్రాలు అందజేయనున్న నేపథ్యంలో హైదరాబాద్‌కు తరలించేందుకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్‌తో కలిసి సమావేశమయ్యారు. వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాలకు చెందిన కానిస్టేబుల్, సివిల్, ఏఆర్, ట్రాన్స్‌పోర్టు, ఫైర్, ఎక్సైజ్, ప్రత్యేక పోలీసు విభాగాలకు చెందిన 982 మందిని తరలించేందుకు 18 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జడ్పీ సీఈవో రాంరెడ్డి, ఏఈసీపీ సురేంద్ర, కమాండెంట్ ఎస్పీ శివప్రసాద్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు పురుషోత్తంరెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై ఫ్లాష్ మాబ్

వరంగల్, ఫిబ్రవరి 13 : రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం ఎంజీఎం దవాఖాన సెంటర్ నుంచి ర్యాలీ తీసిన తాళ్ల పద్మావతి ఫార్మసీ విద్యార్థులు భద్రకాళీ ఆర్చిగేట్ వద్ద ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. ట్రాఫిక్ ఏసీపీ భోజరావు, విద్యా సంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం, జిల్లా యువజన అధికారి అన్వేష్ పాల్గొన్నారు.

స్కూల్ బస్సు డ్రైవర్లకు అవగాహన

ఖిలావరంగల్ : రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా విద్యాసంస్థల బస్సుల అసోసియేషన్ అధ్యక్షుడు గాదె స్వరూప్‌రెడ్డి ఆధ్వర్యంలో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. వరంగల్ ఆర్టీవో రంగారావు ముఖ్య అతిథిగా హాజరై డ్రైవర్లు విధి నిర్వహణలో తీసుకోవాల్సిన చర్యలు, బాధ్యతలను వివరించారు. వరంగల్ ఎంవీఐలు రవీందర్, శ్రీనివాస్, అసోసియేషన్ల బాధ్యులు బుచ్చిబాబు, శంకర్, సారయ్య, రమణారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, భాస్కర్, హైమద్, కమలాకర్‌రెడ్డి, శ్యామ్, ఫిరోజ్ పాల్గొన్నారు.

'డ్రైవర్ల గొంతు కోస్తున్న ప్రభుత్వాలు'

వరంగల్‌చౌరస్తా : ఏ మహిళ కోరని మహాలక్ష్మీ పథకాన్ని అమలు చేస్తూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, హిట్ అండ్ రన్ సెక్షన్ 106(1),(2)ను అమలు చేస్తూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల గొంతు కోస్తున్నాయని మన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా నాయకుడు ఈసంపల్లి సంజీవ ధ్వజమెత్తారు. ఈ మేరకు వరంగల్ బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన రాష్ట్రవ్యాప్త బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 16న చేపట్టనున్న రాష్ట్రవ్యాప్త ఆటోల బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కబడ్డీ క్రీడాకారులు సత్తాచాటాలి

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 13 : సూర్యాపేట జిల్లాలో ఈ నెల 16 నుంచి జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు వెళ్తున్న సబ్‌జూనియర్స్ బాలబాలికలు సత్తా చాటాలని ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ అజీజ్‌ఖాన్, ఉపాధ్యక్షుడు నలుబోలు సతీశ్ అన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు జేఎన్ఎస్‌లో టీషర్ట్స్ అందించారు.